# సొరపాద



ఎం. పద్మినీదేవి

"శ్యామలా మన మారుతికీవూరు ట్రాన్స్‌ఫర్ అయిందోయ్! వాళ్ళ కజిన్ చెప్పాడు."

"అబ్బ! ఏం పిలుపది అన్నయ్యా మీరిలా మాట్లాడితే మేం కూడా పేర్లు మార్చుకుంటాం" అని నవ్వుతూ మంచి నీళ్ళు తెచ్చి ఇచ్చింది శ్యామ్రావు భార్య చందన.

"ఎడ్రస్ సంపాదించారా రమణ వాడిని చూసి యుగాలైనట్టుంది" అన్నాడు శ్యామ్రావు.

మారుతి, రమణ, శ్యామ్రావు బాల్య ప్రాణస్నేహితులు. ఒక పలక మీద అక్షరాలు దిద్ది ఒకే కాన్వకేషనల్ డిగ్రీలు పుచ్చుకున్నారు.

ఆ తర్వాతే దారులు వేరయ్యాయి. మారుతి బ్యాంక్ ఉద్యోగి అయి వూళ్ళు తిరుగుతున్నాడు. రమణ తండ్రి వ్యాపారం చూసుకుంటూ హైదరాబాద్‌లోనే ఉన్నా ప్రయాణాలెక్కువే. శ్యామ్రావు ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా స్థిరపడ్డాడు. ఎమ్‌సెట్ పుణ్యమా అని సూర్యోదయానికి ముందే బయల్దేరి చుక్కలు వచ్చిన తరువాత ఇంటికి వస్తాడు. మొత్తానికి నాలుగు చేతులా సంపాదిస్తున్నాడు.

'నేను వాడి ఎడ్రస్‌తోనే వచ్చాను. మళ్ళీ రేపు నేను ఊరెళ్ళాలి కూడా. తొందరగా బయల్దేరు" అన్నాడు రమణ, చందన ఇచ్చిన కాఫీ అందుకుంటూ.

మిత్రులిద్దరూ 'స్కూటర్లు తీసే సమయానికి 'ఆగండాగండి' అంటూ బారెడు పొడవున్న సొరకాయతో ప్రత్యక్షమైంది చందన.

శ్యామ్రావు రోజంతా పిల్లల మధ్య గడిపితే చందన మొక్కల మధ్య గడుపుతుంది. చందనకి చెట్లంటే ప్రాణం. అందుకే భర్తని పోరి చుట్టూ ఖాళీస్థలం ఉన్న ఇల్లు కొనిపించింది. తన చేతుల్తో పెంచిన మొక్కలు పూసిన పూలు, కాసిన కాయలు అందరికీ పంచటం అంటే చందనకు చాలా యిష్టం.

"అబ్బ! సొరకాయ తీసుకుపోవటం ఏమిటి అసహ్యంగా" అనేటప్పటికి అందుకుంది చందన "మీకివన్నీ ఏం తెలుస్తాయి? వంటింటి విషయాలు మేం చెప్పినట్లు వినాలంతే. లేత సొరకాయ అందునా అపుడే చెట్టు నుంచి కోసుకున్నవి ఎంత రుచి? బజార్లో కొన్న వాటికారుచి వస్తుందా? మా దొడ్లో కాసిందోయ్ అని చెప్పి మీ ఫ్రెండుకిస్తే ఎంత సంతోషిస్తాడాయన. బాల్య స్నేహితుడు కదా అతగాడి దగ్గరకి వట్టి చేతుల్తో వెళ్ళొచ్చా. ఈ సొరకాయ కూర తిన్నాక..."

"తీసుకు పదరా సొరకాయ ఇటీయి చెల్లమ్మా!" అటూ రమణ కాయ అందుకున్నాడు.

చందన వాక్ప్రవాహం ఆగింది. కాని శ్యామ్రావు ఊరుకున్నాడా?

"ఇంత పెద్ద కాయ ఎలా తీసుకువెళ్ళటం? కాలి దగ్గర ఇమడదే" అంటూ కేకలేశాడు.

"ఉండండి చెప్తా!" అని క్షణాల్లో వెళ్ళి చందన ఓ సంచీ, తాడూ తీసుకువచ్చింది.

సగం సొరకాయ సంచీలోకి దూరింది. కాగా దానికి తాడు చుట్టి సీటుకు కట్టి మొత్తానికి తన సీటును సొరకాయ సొంతం చేసి తృప్తిగా చందన 'ఇహ వెళ్ళండి' అంది 'బుజ్జి ముండ ఎంత పొడవు పెరిగిందో' అని సంతోషపడుతూ.

'ఖర్మ, ఖర్మ' అని మనసులో తిట్టుకుని భార్య చూడకుండా నుదిటి మీద రెండు అంటించుకుని స్కూటరెక్కాడు శ్యామ్రావు.

రయ్యిమని స్కూటర్ వెడుతుంటే కట్లు వదులైనాయేమో! శివాలెత్తినట్లు ఊగిపోతోంది సొరకాయ.

వెనక వస్తున్న రమణ 'శ్యామలా' అని కేక పెట్టే లోపే సొరకాయ బంధనాలు ఛేదించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన సంతోషంతో గాబోలు స్కూటర్ మీద నుంచి కిందికురికి బిజీ రోడ్డు మీద పిల్లి మొగ్గలువేసింది.

అది గమనించి శ్యామ్రావు స్కూటర్ ఆపేలోగా స్పీడుగా వచ్చి ఓ కుర్ర వెధవ సొరకాయమీదకి సైకిలెక్కించి రోడ్డుకు సాష్టాంగపడ్డాడు.

ఒక్కసారి రోడ్డు స్థంభించింది. ట్రాఫిక్ సిగ్నలు లేకుండానే బుద్ధిగా ఆగిపోయిన ట్రాఫిక్ని గమనించి ఒగుర్చుకుంటూ పరిగెత్తుకొచ్చాడు కానిస్టేబుల్.

"ఎవరిదీ సొరకాయ?" అని వూగిపోతూ అర్చాడు. 'వెధవ గొడవ, వెధవ సొరకాయ' అని కడుపులో తిట్టుకున్నాడేగాని శ్యామ్రావు ఉలకలేదు, పలకలేదు. కాని రమణ మాత్రం 'అయ్యో! మాదేనండీ!' అని అరిచి గబగబా ముందుకొచ్చి సొరకాయ తీశాడు.

సైకిలిస్టును లేపి 'ఫో' అని గదమాయించి 'మీరుండుండి' అని కళ్ళెర్రచేశాడు రమణని.

బీటవారిన సొరకాయ చేతబట్టుకుని స్కూటర్ దగ్గరకు రమణ వచ్చేలోగా శ్యామ్రావు ఒడుపుగా ముందుకు వెళ్ళిపోయాడు.

'ఏం ఫెనాల్టీ వేస్తాడో ఏమిటో వెధవ సొరకాయ వెధవ సొద వచ్చి పడింది' అని భార్యని, సొరకాయని, రమణని, పోలీసుని తిట్టుకుంటూ కాస్త దూరం వెళ్ళి ఓ వారగా ఆగిపోయాడు.

'పాపం పిచ్చి రమణ ఇరుక్కుపోయాడు' అని మనసు గోలపెడుతూనే వుంది.

"ఏంటయ్యా! ఇంతోటి సొరకాయ కాస్త జాగ్రత్తగా పట్టుకెళ్ళలేరా. వెనకాల ఏ బండీ స్పీడుగా రాలేదు కాబట్టి కానీ లేకపోతే ఆ కుర్రాడు సచ్చుండేవాడు" అన్నాడు పోలీసు.

నీళ్ళు నములుతూ రమణ బిక్క మొహం వేశాడు. పోలీస్ రమణ చేతిలో సొరకాయ లాక్కున్నాడు. వెంటనే రమణ "మా దొడ్లో కాసిందండీ! పోనీ మీరు పట్టుకెళ్ళండి" అనేశాడు.

"ఇంత పెద్ద సొరకాయ నాకెందుకయ్యా? ఇద్దరం మనుష్యులం!" అంటూ ఉదారంగా బీట వేసిన సొరకాయని పుటుక్కున విరిచి ఓ ముక్క రమణ చేతిలో పెట్టి చక్కాపోయాడు.

'అమ్మయ్య' అని ఆ సగం ముక్క కాళ్ళ దగ్గర పడేసుకుని స్కూటరెక్కాడు రమణ.

ఫర్లాంగు దూరం వచ్చేసరికి రోడ్డు వారగా ఎదురు చూస్తున్నాడు శ్యామ్రావు.

రమణకి ఒళ్ళు మండింది. శ్యామ్రావుని మింగేసేటట్టు చూశాడు. గబిక్కిన స్కూటరాపి సొరకాయ ముక్కని శ్యామ్రావు మీదకి విసిరినంత పని చేశాడు.

'సంచీ ఏది? మిగతా ముక్కేది?' బిక్కమొహంతో అడిగాడు శ్యామ్రావు.

"సంచీ సంగతి నాకు తెలీదు. ముక్క కావాలంటే వెనక్కెళ్ళి పోలీసునడిగిపుచ్చుకో" అన్నాడు రమణ.

"సొరకాయ మాదే అని ఎందుకు అరిచావురా రమణా! ఇద్దరం ఇరుక్కోవటం ఎందుకని తప్పించుకున్నా! సారీరా! డబ్బేమన్నా తీసుకున్నాడా?" బాధ పడ్డాడు శ్యామ్రావు.

రమణకది నిజమే అనిపించింది. పాపం చందన మీద జాలి కంటే ఏపుగా పెరిగిన సొరకాయ మీద తనకున్న మమకారం అలా అరిచేలా చేసింది. పోనీలే సగమైనా దక్కింది అని తృప్తి పడ్డాడు.



# శరణు శరణు

పాలితగీర్వాణి పల్లవ మృదుపాణి శర్వాణి
శుకవాణి శరణు శరణు
భక్త కల్పక వల్లి ప్రకట భాగ్యమతల్లి జగము
లేలేడి తల్లి శరణు శరణు
మధురోష్ఠజిత బింబ మహిసన్నిభనితంబ
సరసవాక్య కదంబ శరణు శరణు
చంపక సుమనాస చారుతరోల్లాస సల్లలిత
దరహాస శరణు శరణు
వనజ భవ ముఖ్య సురబృంద వంద్యమాన
చరణ పంకరుహ ద్వంద్వ శరణు శరణు
ఆదిశక్తి పరంజ్యోతి యఖిల జనని శంభురాణి
మహేశ్వరి శరణు శరణు!
చింతామహాధ్వాంత సంతానర విదీప్తి బంధుర
విక్రమ గ్రంధ టీక పరిపంథి వరగర్వ పర్వత
దంభోళి సకల విపద్దంభజలధి నౌక
కుశల పరంపరాకుముదినీ చంద్రిక చటుల
ఘనారంభజలధి వేల
చాతురీలతి కోపభయ ఘనోసఘ్నంబు బుద్ధి
జాడ్యేధ్మసమిద్ధకీల
కార్య విధి సాధనాత్యంత కాంక్ష్యమాన
భాసురాంజనమగుచును ప్రౌఢికెక్కి
ప్రకట జీవైక దీపితా భావమగుచు తనరు
చేతనాచేత నాత్మకము జనని!
బాలశశాంక మౌళినఖపాళికి భీతి లి ధాత,
ఆత్మ శీర్షాళికి నొక్కమార భయహస్తము
లిత్తువటన్న యాసతో
బాల మృణాళ కోమలత భాసిలు నీదు
చతుర్భుజంబులన్
నాలుగు మోములన్ నుతి మొనర్చును కర్వరి
- లోకరక్షకీ!

- సాంధ్యశ్రీ



[illegible] మారుతి మీ యింటికొస్తే, [illegible] ఎలావుంది అని చందన అడగదుట్రా [illegible]? అన్నాడు రమణ.

"[illegible] నిజమలే ఎనీహౌ థ్యాంక్స్" అన్నాడు శ్యామ్రావు.

మారుతి ఇల్లు వచ్చేసింది.

వీధిలో స్నేహితుల్ని చూడగానే ఆనందంతో ముందుకొచ్చాడు మారుతి. శ్యామ్రావు చేతిలో సొరకాయ ముక్క గబుక్కున లాక్కుని ముచ్చికవైపు కాయని విరిచేశాడు. ముచ్చికతో సహా ముక్కని దూరంగా పారేశాడు. మళ్ళీ ముక్క శ్యామ్రావు చేతిలో పెట్టాడు.

కుశల ప్రశ్నలకంటే గడపలోకి రావటానికి కంటే ముందుగా 'ఈ సొరకాయేంటి?' అన్నాడు మెల్లగా.

"మా దొడ్లో కాసింది" కాలరెత్తాడు శ్యామ్రావు.

"అయితే మమ్మల్ని మీ యింటికి పిలవకు" కసిగాడు మారుతి. రమణకేమీ అర్థం కాలేదు.

కాఫీ ఫలహారాలు కబుర్లు కుశల ప్రశ్నలు అన్నీ పూర్తయ్యాయి. "ఇదిగో చెల్లెమ్మా! మా పెరట్లోదీ సొరకాయ" గర్వంగా మారుతి భార్య సత్యవతి కందించాడు రమణ.

సత్యవతి మొహం సంతోషంతో వెలిగింది. ఆప్యాయంగా ఆ ముక్క అందుకుంది. అయ్యో ముచ్చిక తెగిపోయింది కాబోలు అని మనసులో అనుకుని. "మీ దొడ్లో పాదుందా అన్నయ్యా?" అంది. మారుతి మొహం మాడిపోయింది.

"ఏమండీ! మనం వాళ్ళింటికెప్పుడెళదాం?" అంది ఉత్సాహంగా.

"వచ్చేవారం" ముక్తసరిగా సమాధానం ఇచ్చాడు మొహం మాడ్చుకుంటూ.

పాపం రమణకేం తెలుసు సొరకాయ ముచ్చికతో పెనం మీద నూనె రాసి పేపరు దోశలు వేయటంలో సత్యవతికెంత ఆర్టుందో. నెలలో పదిహేను రోజులు ఆ దోశలే తినే మారుతికి తప్ప.

* * *

మరో ఆదివారం వరకు సత్యవతి వేచి ఉండలేదు. హాయిగా శ్యామ్రావు ఫోన్ నెంబరు మారుతినడిగి పుచ్చుకుంది. చందన, సత్యవతి ఫోనులో పలకరించుకున్నారు. స్నేహితులైపోయారు. సత్యవతి భర్తని బ్యాంకుకు పంపించి తను ఆటో ఎక్కింది.

పెరడు చుట్టూ తిరిగి చూసింది. చందనని ఆకాశానికెత్తేసింది. చందన ఎంతో సంబరపడిపోయింది. బొట్టుపెట్టి సొరకాయ చేతిలో పెట్టి "అప్పుడప్పుడూ వస్తూ ఉండండి"అంది. సొరకాయ ఇవ్వటమే కాకుండా సొరకాయతో వివిధ రకాల వంటకాలు ఎలా చేయాలో కూడా చెప్పింది. పాపం అంతవరకూ కూర, పులుసు రెండూ మాత్రమే తెలుసు సత్యవతికి. ఇప్పుడు సొరకాయ హల్వా కూటు, కూర, గుజ్జు పులుసు, వేపుడు, పచ్చడి, ఆవకూర, పులుసు కూర, బెల్లం కూర ఇంకా ఇతర కూరలు కలిపి అనేక రకాలు సొరకాయ వడియాలు ఇవన్నీ చందన సత్యవతికి నేర్పింది.

సత్యవతి కూడా చక్కగా బియ్యం మినపప్పు కలిసి రుబ్బి సుతారంగా సొరకాయ ముచ్చిక నూనెలో ముంచి పెనం మీద పేపరు దోశలు వేయటం చందనకు దగ్గరుండి చేసి చూపించి మరీ నేర్పింది.

అటు సత్యవతి ఇటు చందన సొరయజ్ఞం ప్రారంభించారు. చుట్టు ప్రక్కలవాళ్ళనడిగి కొత్త కొత్త సొరకాయ వంటకాలు ఫోనుల్లో చెప్పటం, ఇంటి దగ్గర చేయటం ప్రారంభించారు.

చందన, సత్యవతుల స్నేహం సొరతీగలా అల్లుకుపోయి రోజుకో సొరపిందెలా వృద్ధి పొందసాగింది.

మారుతి, శ్యామ్రావులే ఇరుక్కుపోయారు. శ్యామ్రావు తెల్లారుజామున 5 గంటలకు గుక్కెడు కాఫీ గొంతులో పోసుకుని బయల్దేరితే అకాడమీ వెనక కాలేజీ దాని వెనక ట్యుటోరియల్స్ అంటూ ఇంట్లో తినేది వంటి పూట తిండే గనుక, ఏదో సర్దుకుపోయాడు.

కాని పాపం సాపాటు అయినా ఫలహారం అయినా గృహిణినే నమ్ముకున్న మారుతి తల్లక్రిందులవటం తప్పలేదు. పుట్టిన రోజు సొరకాయ పాయసం, పండుగ రోజున సొరకాయ హల్వా ఇలా రోజుకు మూడు సొరకాయలు, ముప్పై రకాలుగా సాగుతోంది.

అంతటితో ఆగిపోలా! శ్యామ్రావు ఇంటికి దగ్గరగా రెండు వందల గజాల స్థలం అమ్మకానికి వచ్చింది. అది కొని చిన్న ఇల్లు కట్టుకుని బోలెడు పాదులు పెంచుకోవాలని సత్యవతి చాలా ఉత్సాహపడింది. మారుతిని నిలవనీయలేదు. పుట్టింటి నుంచి కొంత సైకం తెప్పించింది. తన బంగారం అమ్మటానికి కూడా సిద్ధపడిపోయింది.

వారాల తరబడి సొరకాయ తినటం వల్లనేమో మారుతికి శ్యామ్రావుకి బుద్ధి పని చేయలేదు. కాని ఈ బాధలకు అతీతంగా ఉన్న వాడూ, వంట చేయటం బోర్ అనుకునే సీతాదేవికి పతి అయిన రమణ మారుతికి మంత్రోపదేశం చేశాడు.

సత్యవతి కోరిన విధంగా మారుతికి ప్లాటు కొనక తప్పింది కాదు. కాని అంతలోనే అర్జంటుగా బాంబాయికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి.

ఎంతో బాధపడిపోయింది. తాను కొన్న స్థలంలో మొక్కలు పెంచమని చందనకి అప్పగింతలు పెట్టి బాంబాయికి భర్తతో వెళ్ళిపోయి ఓ ఏడంతస్తుల మేడలో మూడో అంతస్తులో దిగిపోయింది.

మారుతి ట్రై చేసుకుని మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడని సత్యవతికి తెలియదు. తనని మళ్ళీ హైదరాబాద్ పంపమని మారుతి నెలకో అర్జీ రాసి ఖరీ సత్యవతికి చూపిస్తూనే వున్నాడు. కిటికీలోంచి ఆకాశం చూస్తూ తన పెరట్లోని తోటని సత్యవతి ఊహించుకుంటూనే వుంది.

❋

